ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.02.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ అత్యంత వేగంగా నడిచే పలు బుల్లెట్ రైళ్లకు కేంద్రంగా మారబోతోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు.

2. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను నిర్వహిస్తోందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు.

3. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ బడ్జెట్ ను మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ప్రశంసించారు.

4. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుగుతుండగా, సిట్ చీఫ్ వి.సి. సజ్జనార్ దానిపై వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

**ASWINI VAISHNAV:**

తెలంగాణ అత్యంత వేగంగా నడిచే పలు బుల్లెట్ రైళ్లకు కేంద్రంగా మారబోతోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు. ఢిల్లీ నుంచి ఈరోజు ఆన్ లైన్ ద్వారా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణకు గతంతో పోలిస్తే ఆరు రెట్లు రైల్వే బడ్జెట్ లో కేటాయించడం జరిగిందని, అందుకుగాను సుమారు 5 వేల 454 కోట్ల రూపాయలతో వివిధ ప్రాజెక్టులను కేటాయించినట్లు తెలిపారు. సుమారు 48 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులు వివిధ

స్థాయిలలో నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పూణే లకు కొత్త బుల్లెట్ రైళ్లను కేటాయించినట్లు, 40 స్టేషన్లను అమృత్ భారత్ పథకం కింద సుమారు 7 వేల కోట్ల రూపాయలతో ఆధునీకరించినట్లు మంత్రి తెలియజేశారు. హైస్పీడ్ ప్రాజెక్ట్ ల అమరిక, రూపకల్పన తుది దశలో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించనున్న హైస్పీడ్ డైమండ్ రైళ్లతో భారత్ గేమ్ చేంజర్ గా మారబోతోందని అన్నారు. అదే విధంగా కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో పలు రైల్వే ప్రాజెక్టులకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చినట్లు అశ్విని వైష్ణవ్ తెలియజేశారు.

**MSM**

**CHARGESHEET:**

కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను నిర్లక్ష్యం చేస్తూ కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం మాత్రమే మున్సిపల్ ఎన్నికలను నిర్వహిస్తోందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, నెరవేర్చని ఎన్నికల హామీలను తెలియజేస్తూ అధికారిక చార్జ్ షీట్ ను భారతీయ జనతా పార్టీ విడుదల చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 24 నెలల్లో సాధించిన ప్రగతి గురించి పాదర్శకమైన నివేదికను సమర్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సమయానికి జీతాలను అందించడం లేదని, విద్యా, వైద్య రంగాలలో కాంగ్రెస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

**MSV**

**DK ARUNA:**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ బడ్జెట్ ను మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ... రైతులు , యువకులు , చేతి

వృత్తుల వారికి ఉపాధికి వారి ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. తెలంగాణకు 3 హై-స్పీడ్ రైల్ కారిడార్‌లు ప్రకటించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. దూరదృష్టితో దీర్ఘకాలిక నిర్ణయాల వల్ల భారత జిడిపి 7 శాతం పెరిగిందని ఆమె వెల్లడించారు. క్యాన్సర్‌తో పాటు పలు రకాల మందులపై పన్ను రాయితీ ఇచ్చి పేద రోగులకు ఉపశమనం కల్పించారని డీకే అరుణ స్పష్టం చేశారు.

బైట్ ... డికే అరుణ

PTC, MBNR

**SEED FESTIVAL:**

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తనా ల పండుగ ముందస్తు అవగాహన సదస్సు జరిగింది. రోగ రహిత జీవనానికి దేశీ విత్తనాలే పరిష్కారం అనే అంశంపై జరిగిన ఈ చర్చా వేదికలో పలువురు ప్రముఖులు కీలక ప్రసంగాలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి , ఎన్. రఘువీరా రెడ్డి.. వాతావరణ మార్పుల వేళ విత్తన సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి , భావి తరాల ఆరోగ్యానికి దేశీ విత్తనాల పరిరక్షణే ఏకైక మార్గమని అన్నారు. రంగారెడ్డి జిల్లా , కడ్తాల్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు జరగనున్న తెలంగాణ రెండో విత్తన ఉత్సవం గురించి వారు వివరించారు. మన సంప్రదాయ పంటలను పునరుద్ధరించడమే ఈ ఉత్సవం ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

పిటిసి, హైదరాబాద్

**RS-MOTION OF THANKS:**

పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను రాజ్యసభ చేపట్టింది. ఈ చర్చ కోసం మొత్తం 16 గంటల సమయాన్ని కేటాయించారు. 'వికసిత్ భారత్' దిశగా దేశం సాగిస్తున్న ప్రయాణానికి రాష్ట్రపతి ప్రసంగం స్పష్టమైన , దార్శనికతను అందించిందని ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సి. సదానందన్ మాస్టర్ తెలిపారు. ఎన్‌డీఏ ప్రభుత్వం మొదటి రోజు నుంచే

సామాజిక న్యాయం , పేదరిక నిర్మూలన విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతోందన్నారు. 'సబ్కా సాథ్ , సబ్కా వికాస్ , సబ్కా విశ్వాస్ , సబ్కా ప్రయాస్ ' అన్న వ్యూహంతోనే వికసిత్ భారత్‌ను నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో ప్రభుత్వం 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొ చ్చిందని సదానందన్ తెలిపారు. ప్రస్తుతం సుమారు 95 కోట్ల మంది భారతీయులకు సామాజిక భద్రతా కవరేజీ అందుతోందని అన్నారు. దేశం ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు పెట్టుబడులను ఆహ్వానిస్తోందని ఆయన పేర్కొన్నారు.

**NSD**

**RAJANNA SIRCILLA:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సుందరయ్య నగర్ ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

బైట్ ... గరిమా అగర్వాల్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**KAVITHA:**

ఫోన్ ట్యాపింగ్ వివాదం కొనసాగడంపై రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లవుతున్నా ప్రత్యేక దర్యాప్తు బృందం ఇంత వరకు ముగింపునకు రావడం లేదని పేర్కొన్నారు. బాధ్యులను గుర్తించి చట్ట ప్రకారం శిక్ష పడేలా విచారణను వేగంగా పూర్తి చేయాలని కోరారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె... సిట్ విచారణ ప్రక్రియలో ఏం జరిగిందో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుపై ఇప్పటికైనా స్పష్టం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

**MSV**

**HARISH RAO:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిట్ చీఫ్ వి.సి. సజ్జనార్ చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు ఖండించారు. కోర్టు విచారణ జరగకముందే చట్ట విరుద్ధమని ప్రకటించడంపై హరీష్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని న్యాయస్థానం విచారించి నిర్ణయం తీసుకోకముందే సిట్ అధిపతి బహిరంగంగా దానిని చట్ట విరుద్ధమని పేర్కొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో, కోర్టు తీర్పు వెలువడే వరకు ఏ ఆరోపణనైనా నేరంగా పరిగణించలేమని అన్నారు.

MSV

**SAKSHAM**

సికింద్రాబాద్‌లోని నిపిడ్ సంస్థలో ఇవాళ చమురు , సహజవాయువు పొదుపు అవగాహన ప్రచార కార్యక్రమం 'సాక్షం-2026' ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెసో హైదరాబాద్ సర్కిల్ జాయింట్ చీఫ్ కంట్రోలర్ వి.కె. మిశ్రా మాట్లాడుతూ ... శక్తి సంరక్షణ ప్రస్తుతం అత్యంత కీలక మని, పౌరులు ముఖ్యంగా యువత ఈ దిశగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు . నిపిడ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్ రెడ్డి , తదితరు లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన , చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ చమురు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంధన పొదుపు , పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటారు. చమురు పొదుపుతో పచ్చని భవిష్యత్తును నిర్మించాలనే ఈ ప్రచార కార్యక్రమం ఫిబ్రవరి 16 వరకు కొనసాగుతుంది.

MSV

**PONNAM:**

ఫోన్ ట్యాపింగ్ ను ఒక ఘోరమైన నేరంగా అభివర్ణిస్తూ రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ నేతలను విమర్శించారు. హుస్నాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... వ్యక్తుల వ్యక్తిగత, ఆర్థిక, వృత్తిపరమైన జీవితాలపై నిఘా

పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. హింసాత్మక నిరసనలను ప్రేరేపిస్తూ గందరగోళం సృష్టించడం ద్వారా ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఆరోపించారు.

**MSV**

**NALGONDA:**

7వ మైనర్ ఇరిగేషన్ రెండవ జలవనరుల గణనను ఈనెల 7వ తేది లోపు పూర్తి చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ట్యాంకులు, చెక్ డ్యామ్ లు, బావులు, బోరు బావుల గురించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.

**PTC, NLG**

**SMILE:**

జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం కింద 118 మంది బాల కార్మికులను వెట్టి చారికి నుంచి విముక్తి కల్పించినట్లు నల్గొండ పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. వీరిలో 13 మంది బాలికలు, 105 మంది బాలురు ఉన్నారు.

PTC, NLG

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 2nd FEB, 2026**
**MSV:HR (Released at 16:12) PAGE NO: 01**

**KAVITHA:** State Jagruthi President Kavitha expressed her concerns regarding the ongoing phone tapping case investigation. She noted that despite two years passing, the Special Investigation Team (SIT) has yet to reach a conclusion. Kavitha urged for a swift resolution to the inquiry to ensure that those responsible are held accountable and punished according to the law. Speaking to media in Hyderabad, she voiced her expectation that former Chief Minister Chandrasekhar Rao would eventually clarify what transpired during the SIT's investigative process. Kavitha accused the Congress party of colluding with deceptive elements to orchestrate political dramas. She mentioned her suspicion that both her and her husband's phones were among those tapped. She affirmed her willingness to cooperate fully with the SIT officials if summoned for questioning. MSV 11

**PONNAM** : State Transport and BC Welfare Minister Ponnam Prabhakar strongly criticized BRS leaders, describing phone tapping as a heinous crime. Speaking to the media in Husnabad, the Minister stated that the struggle for State was rooted in self-respect. He condemned the act of spying on the personal, financial, and professional lives of individuals as a deeply unethical breach of trust. He accused the opposition of attempting to gain political mileage by inciting violent protests and creating a ruckus over the investigation. He clarified that the law is simply taking its course and dismissed allegations of political vendetta or conspiracy, asserting that there is no room for malice in a legal inquiry. The Minister challenged those involved to prove their innocence through the proper investigative channels rather than resorting to "diversion politics." MSV 11

**AI SUMMIT**: The India AI Impact Summit commencing on the 16th of this month in New Delhi has received over 35 thousand registrations. The Ministry of Electronics and IT informed that the five day event is expected to witness participation from over hundred countries, including 15 to 20 Heads of Government, Ministers from various countries, and over 40 CEOs of leading global and Indian companies. The Ministry added that around five hundred prominent figures from the global AI ecosystem, including innovators, researchers and Chief Technology Officers, are also expected to attend the summit. The event will feature seven flagship events, collectively engaging over three lakh participants. The Summit will also feature a startup showcase of over five hundred AI startups and host around five hundred sessions alongside the main programme. The Ministry further described the summit as one of the most comprehensive AI-focused global convenings. NSD FOR URDU 13



**CHARGESHEET** :State BJP Chief Ramchandar Rao alleged State government conducting municipal elections to get funds from Union Government while neglecting essential governance. Ramchander Rao launched a sharp critique against the Congress government, accusing it of securing power through fraudulent promises and failing to implement its guarantees even after two years in office. Speaking in Hyderabad, he announced that the BJP has released a formal "charge sheet" against the state government to highlight its deceptive practices and unfulfilled electoral vows. He demanded that the Congress administration provide a transparent account of its achievements over the past twenty-four months. He pointed out that employees are not receiving salaries on time and accused the administration of failing the education and healthcare sectors. Specifically, he

questioned about unemployment allowance and criticized the delay in fee reimbursements. MSV 15

**RS-MOTION OF THANKS**: The Rajya Sabha has taken up discussion on the motion of thanks on the President Dropoudi Murmu's address to the joint sitting of both the Houses of Parliament. A total of 16 hours have been allotted for the discussion. Moving the motion, Nominated Member C Sadanandan Master said, President Murmu in her address has articulated a clear and confident vision of India's journeys towards Viksit Bharat. He said, from day one, the NDA government has been very clear about social justice and poverty eradication. The MP said, Viksit Bharat can be built only with the basic strategy Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas and Sabka prayas. He said, Government was able to bring 25 crore people out of poverty in the last decade. Sadanandan Master said, about 95 crore Indians have social security cover today. He said, Government is moving forward on the path of reform express and the country is witnessing unprecedented investment in modern infrastructure. NSD 13

**NALGONDA:** The Nalgonda District Collector directed officials to complete the 7th Minor Irrigation and 2nd Water Bodies Census by February 7, 2026. Emphasizing field-level accuracy, the Collector ordered the precise documentation of tanks, check dams, wells, and borewells. Proper inter-departmental coordination is essential to prevent delays. This data will serve as a vital foundation for future irrigation planning and water conservation strategies, ensuring a clear understanding of the district's water resources.PTC/NLG7



**HARISH RAO:** Former Minister Harish Rao has strongly objected to the manner in which the SIT Chief, Sajjanar VC, has publicly referred to the issue of phone tapping as "illegal" even before the matter has been examined and decided by a competent court of law. Harish Rao said such a statement is legally unsustainable and deeply disturbing, especially coming from the head of a Special Investigation Team. In a constitutional democracy, it is a well-settled principle that until a court of law records a finding, no allegation can be treated as an offence. This principle flows directly from Article 21 of the Constitution of India and the doctrine of presumption of innocence. He pointed out that the role of the police is strictly limited to investigation. Police officers are not judges or adjudicators, and they have no authority to declare any act as "illegal" at the stage of enquiry. MSV 11

**SEED FESTIVAL**: An introductory seminar of the 2nd Telangana Seed Festival was held at the Somajiguda Press Club in Hyderabad today, emphasizing that indigenous seeds are the key to a disease-free life. Senior Congress leader N.

Raghuveera Reddy as Chief Guest, highlighted that preserving native seeds is essential to combat climate change and seed crises. Experts like Yadlapalli Venkateswara Rao joined environmentalists and women farmers to advocate for "seed sovereignty" and toxic-free food. The upcoming main festival, scheduled for February 6–8 in Kadthal, Rangareddy district, aims to honor traditional farming wisdom and revive indigenous crop varieties for future generations. PTC/HYD 9

**MANDAVIYA:** Union Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya today launched MY Bharat Budget Quest 2026, following the success of the Viksit Bharat Young Leaders Dialogue. The nationwide youth-centric initiative, which will commence tomorrow, is aimed at enhancing the understanding of the Union Budget by the Youths of the country, making budgetary provisions more accessible, relatable and citizen-centric. It seeks to connect the Budget with the everyday lives of citizens by engaging youth from across the country through a structured and participatory framework. Launching the initiative, the Minister said that with MY Bharat Budget Quest, the government focuses to empower young voices. Minister said to the youth register on MY Bharat portal till the 17th of this month. NSD 11



**SAKSHAM:** The 'SAKSHAM-2026' campaign, a nationwide initiative focused on oil and gas conservation, was grandly inaugurated today at the NIEPID institute in Secunderabad. Gracing the event as the chief guest, V.K. Mishra, Joint Chief Controller of Explosives (PESO), Hyderabad Circle, stated that energy conservation is currently of paramount importance and urged all citizens, particularly the youth, to become more aware of this cause. The ceremony, attended by NIEPID Deputy Director Sravan Reddy and other dignitaries, featured captivating cultural performances by students with intellectual disabilities. As part of the awareness drive, essay writing and painting competitions were organized for school students, with prizes awarded to the winners. Representatives from various oil marketing companies also attended to reaffirm their commitment to fuel efficiency and environmental protection. This conservation campaign, aimed at building a greener future through responsible energy usage, will continue until February 16, 2026. MSV 14

**DK ARUNA:** BJP National Vice President and Mahabubnagar MP D.K. Aruna lauded the "Viksit Bharat" budget presented by Union Finance Minister Nirmala Sitharaman. Speaking at the party office, she highlighted its focus on farmers, youth, and healthcare, particularly praising the allocation for three high-speed rail corridors in Telangana. She noted that long-term strategic decisions have boosted

GDP by 7% and emphasized tax relief on cancer medicines and defense funding as major achievements for the nation.(BYTE) PTC/MBBN 7

**SMILE:** Nalgonda SP Sharath Chandra Pawar announced that 118 child laborers, including 105 boys and 13 girls, were rescued during January's "Operation Smile." Coordinating with multiple departments, special teams conducted raids on factories and brick kilns, resulting in 92 cases. Most rescued children hailed from states like Bihar and Chhattisgarh. The SP warned of strict legal action against employers, emphasizing that children belong in schools rather than workplaces to ensure their welfare. PTC/NLG 6



**RAJANNA SIRCILLA:** During an awareness and motivational session at the Sundarayya Nagar SC Welfare Hostel in Rajanna Sircilla, District Collector Garima Agrawal emphasized that Class 10 is a pivotal milestone for every student. She noted that the marks achieved now significantly influence future educational opportunities and career paths. To ensure success in the upcoming annual exams, the Collector advised students to maintain a disciplined daily schedule, suggesting at least three to four hours of self-study alongside regular sessions. She urged them to prepare subject-wise timetables, practice previous question papers, and improve their writing speed to match exam conditions. Regardless of their background, she encouraged students to focus on every subject with dedication to secure high grades and reach prestigious positions in their future professional lives.(BYTE)PTC/RS 11

**HEADLINES**

1. State BJP releases charge sheet on congress government years rule. BJP President Ramchandar Rao alleges state government conducting municipal elections to get funds from Union government.
2. MP D.K. Aruna lauds Finance Minister Nirmala Seetaraman on "Viksit Bharat" budget.
3. Kavitha expresses concern on prolonged investigation in phone tapping case.
4. Harish Rao questions SIT Chief VC Sajjannar's public remarks on phone tapping case.

**ORDER**

CHARGESHEET - DK ARUNA - SEED FESTIVAL - RS MOTION OF THANKS – AI SUMMIT(URDU) – MANDAVIYA -

**BREAK**

RAJANNA SIRCILLA – KAVITHA- HARISH RAO – PONNAM-– NALGONDA – SMILE - SAKSHAM - OTHER ITEMS IF ANY…..